# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 219 పేజీలు : 8 వెల : రూ.2/- గురువారం 03 సెప్టెంబర్ 2026 వైయస్ఆర్ కడప

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## నేపాల్‌లో వరద బీభత్సం..

**1,127 చేరిన మృతుల సంఖ్య**



**న్యూఢిల్లీ,మన జనప్రగతి సెప్టెంబర్ 02:** హిమాలయ దేశం నేపాల్‌ను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేశాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా మృతుల సంఖ్య బుధవారం నాటికి 1,127కు చేరినట్లు నేపాల్ పోలీసులు తెలిపారు. వారం రోజులైనా వేలాది మంది ఆచూకీ తెలియకపోవడంతో సైన్యం, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు గాలింపు, సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. చిత్వాన్‌లో మిగతా2లో...

## అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

**- ఎయిర్ మార్షల్‌గా విశేష సేవలు అందించిన అనుభవం**



2లో

## గొల్లగుప్పలో మలేరియాతో బాలిక మృతి

**గ్రామస్థులందరికీ ఆరోగ్య పరీక్షలు చేండి అధికారులకు డిప్యూటి సిఎం పవన్ ఆదేశం**

**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 02:** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్పలోని గ్రామస్తులందరికీ తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. గ్రామస్తులకు పంపిణీ చేసిన మలేరియా మందులను ల్యాబ్‌కు పంపాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేసి.. బాలిక (7) మృతి ఘటనపై ఆరా తీశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండో తరగతి చదువుతున్న బాలిక మృతిపై ఆయన విచారం వ్యక్తం చేశారు. బాలిక కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ప్రత్యేక వైద్య బృందంతో పర్యవేక్షణ కొనసాగుతోందని డిప్యూటీ సీఎంకు మిగతా2లో...

## అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది..

- రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామన్న హామీని నెరవేర్చాం
- సింహాచలం, అరసవల్లికి నీటిని తరలిస్తాం
- ఉత్తరాంధ్రను ఉన్నతాంధ్రగా మార్చడమే లక్ష్యం
- అనకాపల్లి బహిరంగ సభలో సిఎం చంద్రబాబు



**అనకాపల్లి,మన జనప్రగతి సెప్టెంబర్ 02:** ఉత్తరాంధ్ర దశాబ్దాల కలను సాకారం చేస్తూ, పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి గడ్డపై అడుగుపెట్టాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం సాధించిన ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా అనకాపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని, దాని ఫలితమే ఈ జలయజ్ఞమని అన్నారు.గత ఎన్నికల్లో ప్రధాని మిగతా2లో...



## తెలంగాణ విమానాశ్రాయాలను త్వరగా పూర్తి చేయండి

**- కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం రేవంత్ భేటీ**

**న్యూఢిల్లీ,మన జనప్రగతి సెప్టెంబర్ 02:** తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని మిగతా2లో...

## వైఎస్ వర్ధంతి సందర్బంగా నివాళులు

**తండ్రితో అనుబంధం తలచుకుంటూ జగన్ భావోద్వేగ పోస్ట్**



**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 02:** డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు, పలువురు నేతలు ఆయన్ని స్మరించుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేశారు. 'మిస్ యూ ఆల్వేస్, డాడ్! యూ విల్ ఫరెవర్ బీ మై ఇన్‌స్పిరేషన్' అంటూ తండ్రిని తలచుకు న్నారు.వైఎస్సార్ తనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని జగన్ పేర్కొన్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ.. ఆయన జ్ఞాపకాలను స్మరించారు. మిగతా2లో...



## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

**న్యూఢిల్లీ,మన జనప్రగతి సెప్టెంబర్ 02:** రాష్ట్రపతి ద్రౌపది ముర్మూతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమా వేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధి ంచిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మని మర్యాదపూర్వకంగా మిగతా2లో...

## జేఎన్టీయూలో నూతన హాస్టళ్లను ప్రారంభించిన మంత్రి లోకేశ్



**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 02:** రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు పల్నాడు జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నరసరావుపేట మండలం కాకాని గ్రామ సమీపంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో (జేఎన్టీయూ కాకినాడ పరిధి) నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాలను ఆయన ప్రారంభించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ విద్యార్థుల కోసం ఆధునిక సౌకర్యాలతో ఈ వసతి గృహాలను నిర్మించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి లోకేశ్ ఆవిష్కరిం చారు. అనంతరం గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను రిబ్బన్ కట్ చేసి లాం ఛనంగా ప్రారంభించారు. ప్రారంభో త్సవం తర్వాత హాస్టల్ ప్రాంగణాన్ని, గదులను కలియతిరిగి విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు యూనివర్సిటీ యాజమాన్యం, మిగతా2లో...

## బిసి హాస్టళ్లలో నాణ్యమైన విద్య

**- విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం: మంత్రి సవిత వెల్లడి**



**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 02:** బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఏపీ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. ఆయా హాస్టళ్లు, గురుకులాలు, వాటి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. విజయవాడలోని గుణదల బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో శానిటరీ కిట్లను మంత్రి సవిత బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లిఖార్జున, ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినుల వినతి మేరకు గుణదల మిగతా2లో...

## చంద్రబాబు విజన్‌తో ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

**- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



**అనకాపల్లి,మన జనప్రగతి సెప్టెంబర్ 02:** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తూ గోదావరి జలాలు ఈ ప్రాంతాన్ని తాకాయని, ఇది ముఖ్యమంత్రి, అపర భగీరథుడు చంద్రబాబు దార్శనికత వల్లే సాధ్యమైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు నీరు చేరడం రాష్ట్ర జలవనరుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఆయన అభివర్ణించారు. బుధవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద సీఎం చంద్రబాబు గోదావరి జలాలకు హారతి పట్టడం తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నిమ్మల రామానాయుడు మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాకముందే, పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఉత్తరాంధ్రకు నీరందించాలన్న చంద్రబాబు ముందుచూపు వల్లే ఈరోజు ఈ ప్రాంత ప్రజల దాహం తీరుతోందని మంత్రి అన్నారు. “2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, మిగతా2లో...

# అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది..

(మొదటి పేజీ తరువాయి)
నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని, ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారని చంద్రబాబు గుర్తుచేశారు. "ఆ దీవెనల ఫలితమే నేడు అనకాపల్లికి గోదావరమ్మను తీసుకురావడం. మొన్న వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మను మార్కాపురానికి తరలించాం. ఈరోజు పోలవరం ఎడమ కాలవ ద్వారా గోదావరిని అనకాపల్లికి తీసుకొచ్చాం. ఇది ఒక చారిత్రక ఘట్టం" అని ఆయన అన్నారు. హెలికాప్టర్‌లో వస్తున్నప్పుడు తూర్పు కనుమలు, అడవులు, వాగులను దాటుకుని తరలివస్తున్న గోదావరి జలాలను చూసి ఎంతో సంతృప్తి కలిగిందని తెలిపారు. "అనకాపల్లి బెల్లం ఎంత తీయగా ఉంటుందో, ఈ రోజు అంతే తీయగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ జల ప్రవాహం ఇక్కడితో ఆగదని, వచ్చే ఏడాది సింహాద్రి అప్పన్న చెంతకు, ఆ తర్వాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి పాదాల చెంతకు గోదావరి జలాలను తీసుకెళ్లి వంశధార నదికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "గలగల గోదావరి, బిరబిరా కృష్ణమ్మ అని పాటల్లో విన్నాం. ఇప్పుడు దానిని నిజం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది. ఈ జల విజయం ప్రజల విజయం," అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ఈ ప్రాజెక్టును అనుసంధానించి 12 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రూ. 3,200 కోట్లు ఖర్చు చేస్తామని, 2028 నాటికి వాటిని జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2019 నాటికి మేము పోలవరం పనులను 72% పూర్తి చేశాం. కానీ తర్వాత వచ్చిన గడ్డలి పార్టీ నిర్లక్ష్యంతో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయి ప్రాజెక్టు గోదావరి పాలయ్యే పరిస్థితికి వచ్చింది. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ. 500 కోట్లు కూడా ఖర్చు పెట్టని ఆ నాయకుడు, తన నివాసం కోసం రుషికొండలో ప్యాలెస్‌కు రూ. 500 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ డబ్బుతో నాలుగైదు ప్రాజెక్టులు పూర్తయ్యేవి" అని ఆయన ఆరోపించారు. విశాఖకు డేటా సెంటర్ వస్తే నీరు, విద్యుత్ కొరత వస్తుందని ఇప్పుడు పేటీఎం బ్యాచ్‌తో ప్రచారం చేయిస్తున్నారని, కానీ ఐదు డేటా సెంటర్లకు అవసరమైన దానికంటే వందల రెట్లు ఎక్కువ నీటిని ఇచ్చే శక్తి తమకుందని స్పష్టం చేశారు. భోగాపురం, వెలిగొండలాగే ఈ ప్రాజెక్టు క్రెడిట్‌ను కూడా దొంగిలించేందుకు గత పాలకులు ప్రయత్నిస్తారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు. జలం ఉంటేనే జీవం, జీవితం," అని చంద్రబాబు అన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా మొత్తం 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందుతుందని, పరిశ్రమలకు 23 టీఎంసీల నీటిని కేటాయిస్తామని వివరించారు. అదానీ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్, గ్రీన్ హైడ్రోజన్, సెమీ కండక్టర్, ఫార్మా వంటి పరిశ్రమలతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు. "ఒకప్పుడు హైదరాబాద్ పక్కన రంగారెడ్డి ఎలా అభివృద్ధి చెందిందో, రేపు అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది. ఉత్తరాంధ్ర నుండి వలసలు పోవడం కాదు, ఉత్తరాంధ్రకే వలసలు వస్తారు. ఉత్తరాంధ్ర ఉత్తమాంధ్రగా, ఉన్నతాంధ్రగా మారుతుంది. ఇది ఖాయం, రాసిపెట్టుకోండి" అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పట్టిసీమ, పురుషోత్తపట్నం ద్వారా నదుల అనుసంధానం చేశానని, ఇప్పుడు అనకాపల్లికి నీరు తెచ్చానని, రాబోయే మూడేళ్లలో రూ. 35,000 కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. "పాలకులం కాదు, మీకు సేవకులం. పదవి అంటే పెత్తనం కాదు, జవాబుదారితనం. మాకు అహంకారం లేదు, అంకితభావం ఉంది" అని అన్నారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర విజన్ 2047'తో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బిసి హాస్టళ్లలో నాణ్యమైన విద్య

(మొదటి పేజీ తరువాయి)
హాస్టల్‌లో గ్రంథాలయం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. మంత్రి సవిత మాట్లాడారు. బీసీ హాస్టళ్లలో 1,200 మంది పారిశుధ్య సిబ్బందిని నియమించామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీవ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లకు రూ.6 కోట్ల విలువైన శానిటరీ కిట్లు అందజేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఒక్కో కిట్‌లో 11 రకాల వస్తువులు ఉంటాయని వివరించారు. ఇప్పటికే బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో దోమ తెరలు ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల రక్షణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మెనూ సక్రమంగా అమలు చేసేలా 142 మంది కుక్‌లు, కమాటీలను నియమించామని తెలిపారు. ఇంటిని మైమరిపించేలా హాస్టళ్లు, గురుకులాల్లో వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. వచ్చే పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో ఈ ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని అన్నారు. బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్యా, వసతి అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

# చంద్రబాబు విజన్‌తో ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

(మొదటి పేజీ తరువాయి)
2026 నాటికి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పూర్తి చేస్తామని మాట ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం గడువులోగా పూర్తి చేసి ఈ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకొచ్చాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ రెండేళ్ల కాలంలోనే ఏలేరు, పంప, తాండవ, శారద, వరాహ వంటి ఐదు ప్రధాన నదులను, తొమ్మిది జాతీయ రహదారులను దాటుతూ కెనాల్ నిర్మాణంలో ఉన్న క్లిష్టమైన పనులను పూర్తి చేశామని తెలిపారు. కొమ్మరిలోవ వద్ద 100 మీటర్ల లోతైన కొండను తవ్వి కాలువను తీసుకురావడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నిమ్మల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మంచి చేసే కూటమి ప్రభుత్వానికి, రాష్ట్రాన్ని ముంచేసిన "గొడ్డలి పార్టీ"కి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరుతూ మూడు కీలక విషయాలను ప్రస్తావించారు. "మొదటిది, గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం లెఫ్ట్ మెయిన్ కెనాల్‌పై కనీసం ఒక్క తట్ట మట్టి పని చేయలేదు, అరబస్తా సిమెంట్ వాడలేదు, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అలాంటి పార్టీకి ఉత్తరాంధ్ర గురించి మాట్లాడే హక్కు లేదు" అని ఆరోపించారు.

"రెండోది, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ అసెంబ్లీలో పట్టిసీమను 'వట్టిసీమ' అని, పురుషోత్తపట్నం పనికిరాదని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ఆ పంపులను పీకేస్తానని హెచ్చరించారు. కానీ ఈరోజు అవే పట్టిసీమ పంపులు కృష్ణా డెల్టా ఆయకట్టును ఆదుకుంటున్నాయి. సూపర్ ఎల్ నినో సంవత్సరంలో కూడా 32 టీఎంసీల నీటిని అందించాం.ఆయన పీకేస్తానన్న పురుషోత్తపట్నం లిఫ్ట్ ద్వారానే నేడు ఉత్తరాంధ్రకు నీళ్లు వస్తున్నాయి. ఇది చంద్రబాబు ముందుచూపునకు, గొడ్డలి పార్టీ విధ్వంసకర పాలనకు మధ్య ఉన్న తేడా" అని మంత్రి విమర్శించారు. "మూడవది, 2019 నాటికి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశారు. ఆయన అధికారంలో కొనసాగి ఉంటే 2021కే ప్రాజెక్ట్ పూర్తయ్యేది. కానీ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం, డయాఫ్రం వాల్ ధ్వంసం వంటి చర్యల వల్ల ప్రాజెక్టును నాశనం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే, ఈ సూపర్ ఎల్ నినో సంవత్సరంలో కూడా గోదావరి నుంచి సముద్రంలో వృథాగా కలిసిన 900 టీఎంసీల వరద నీటిలో కనీసం 300 నుంచి 350 టీఎంసీలను కృష్ణా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు తరలించేవాళ్లం" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ అసమర్థత వల్ల తెలుగు జాతి భారీగా నష్టపోయిందని, ఈ ముంచేసే గొడ్డలి పార్టీని ఉత్తరాంధ్ర ప్రజలు తరిమి తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఐదు దశాబ్దాల కల నెరవేరింది

## చంద్రబాబు సంకల్పంతోనే ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

### రాష్ట్ర హోం శాఖ మంత్రి, ఎమ్మెల్యే వంగలపూడి అనిత

**అనకాపల్లి,మన జనప్రగతి సెప్టెంబర్ 02:** ఉత్తరాంధ్ర దశాబ్దాల కలను సాకారం చేస్తూ పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఈ ప్రాంతానికి చేరాయి. ఈ చారిత్రక ఘట్టంపై రాష్ట్ర హోం శాఖ మంత్రి, పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు దృఢ సంకల్పం, అవిశ్రాంత కృషి వల్లే సాధ్యమైందని కొనియాడారు. "నీరు ఉన్నచోటే జీవం, ప్రగతి, అభివృద్ధి ఉంటాయి. ఐదు దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న కలను నిజం చేసిన మహనీయుడు చంద్రబాబు" అని ఆమె ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అనిత మాట్లాడుతూ.. "పోలవరం కేవలం ఒక ప్రాజెక్టు కాదు, అదొక జీవనాడి, ఒక ఎమోషన్. మన చిన్నతనం నుంచి వింటున్న పోలవరం ఈరోజు కళ్లముందు సాకారం కావడం చంద్రబాబు దయవల్లే సాధ్యమైంది. ఆలోచనలు ఎవరికైనా వస్తాయి, కానీ వాటిని కార్యరూపంలో పెట్టే దృఢ సంకల్పం, పట్టుదల,



దైవానుగ్రహం అన్నీ కలిస్తే ఆరు అడుగుల రూపంలో మన ముందున్న చంద్రబాబు గారు" అని అన్నారు. ఈ బృహత్కార్యంలో చంద్రబాబుకు రాముడి వెంట హనుమంతుడిలా సహకరిస్తున్నారంటూ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్ల పాలనపై అనిత తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2014-19 మధ్య చంద్రబాబు పోలవరం పనులను 72% పూర్తి చేస్తే, ఆ తర్వాత వచ్చిన గొడ్డలిపాటి నేతలు రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టును నాశనం చేశారు. ఐదేళ్లలో కనీసం 2% పనులు కూడా చేయకుండా ఆటంకాలు సృష్టించారు. ప్రాజెక్టు ఐదేళ్లు ఆలస్యం కావడం అంటే ఒక రైతు జీవితంలో ఐదేళ్ల నిరీక్షణ, ఒక ప్రాంత అభివృద్ధిలో ఐదేళ్ల వెనకడుగు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రి అసెంబ్లీలో "పోలవరం ఎవరి చేతిలో ప్రారంభం కావాలో రాసిపెట్టి ఉందో, ఆయనే పూర్తి చేస్తారు" అని చెప్పిన మాటలను ఆమె గుర్తుచేశారు. ఆ దైవ సంకల్పం చంద్రబాబు రూపంలో నెరవేరిందని పేర్కొన్నారు. చంద్రబాబును 'అపర భగీరథుడు'గా అభివర్ణించిన అనిత, "పురాణాల్లో భగీరథుడు గంగ కోసం ఘోర తపస్సు చేశాడు. కానీ మనం గోదారమ్మ తల్లిని ఉత్తరాంధ్రకు తీసుకురావడానికి చంద్రబాబుకు ఒకే ఒక్క ఓటు వేశాం. ఆ ఒక్క ఓటుతోనే నాసిక్‌లో పుట్టిన గోదావరి 180 కిలోమీటర్లు ప్రయాణించి మన పొలాల దాకా వచ్చింది" అని అన్నారు. గతంలో వెనుకబడిన నియోజకవర్గంగా ఉన్న పాయకరావుపేట, నేడు ఆర్సెలర్ మిట్టల్ వంటి పరిశ్రమలతో పారిశ్రామిక, వ్యవసాయ ముఖద్వారంగా మారిందని తెలిపారు. "ఒకే ఒక్క ఓటు గోదారమ్మను, ఆర్సెలర్ మిట్టల్‌ను, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను, పరిశ్రమలను తీసుకొచ్చింది. సరైన వ్యక్తికి సరైన సమయంలో ఓటు వేస్తే ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పుడు, మాకు మరో వ్యక్తికి ఓటేయాలన్న ఆలోచన కూడా రాదు. మీరే మా ముఖ్యమంత్రి, మీతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యం" అని అనిత ధీమా వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేసే రోజు ఎంతో దూరంలో లేదని, ముఖ్యమంత్రి వెంటే తామంతా నడుస్తామని స్పష్టం చేశారు.

# నేపాల్‌లో వరద బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)
348, నవల్‌పరాసి ఈస్ట్‌లో 217, నవల్‌పరాసి వెస్ట్‌లో 190, నువాకోట్‌లో 155 మృతదేహాలు వెలికితీశారు. ఇంకా వందలాది మంది గల్లంతవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సాయం అందిస్తున్నారు

# అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

**అయోధ్య,మన జనప్రగతి సెప్టెంబర్ 02:**అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ.. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్టు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా.. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్ట్రన్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరైయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను కూడా అందుకున్నారు. రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది. మదన్ మోహన్ పాండే, మహేశ్ భగచంద్కా, నిర్మలా యాదవ్‌లను సభ్యులుగా ఎంపిక చేసింది. కొన్ని నెలల క్రితం అయోధ్య రామాలయ విరాళాల్లో దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. అందుకే ట్రస్ట్ ప్రక్షాళన దిశగా ఈ మేరకు మార్పులు అనివార్యమయ్యాయి. రాములోరి నిధులు కాజేసిన కేసులో ఎనిమిది మంది ఇప్పటికే అరెస్టయ్యారు. దీంతో అప్పటి జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా దేశంలో దుమారం రేగిన సంగతి తెలిసిందే.

# గొల్లగుప్పలో మలేరియాతో బాలిక మృతి

(మొదటి పేజీ తరువాయి)
జిల్లా కలెక్టర్ వివరించారు. మలేరియా నివారణ కోసం మాత్రలు తీసుకున్న 53 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో పలువురు అనారోగ్యం బారిన పడ్డారు. దీంతో తెలంగాణలోని భద్రాచలంతోపాటు లక్ష్మీపురంలో వారంతా చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని అదేశించిన సంగతి తెలిసిందే.గొల్లగుప్పలో 74 మందికి మలేరియా నివారణ కోసం క్లోరోక్విన్ ట్యాబెట్లు పంపిణీ చేశారు. వీటి వల్ల పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఈ ట్యాబెట్లు వికటించి.. విద్యార్థి జమున (7) మృతి చెందిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ విమానాశ్రాయాలను త్వరగా పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)
పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు.
ఆ పనులకు అదే నెలలో శంకుస్థాపన చేస్తామని రామ్మోహన్ తెలిపారు. తెలంగాణలో ఛాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌కు.. సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. టెలీ టూరిజంతో తెలంగాణలో పర్యాటక రంగం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేశ్ షెట్కార్, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ వర్ధంతి సందర్భంగా నివాళులు

(మొదటి పేజీ తరువాయి)
అంతకు ముందు.. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో, పార్టీ కేడర్‌తో కలిసి నివాళులర్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ఆయన.. ప్రజల మనసుల్లో 'వైఎస్సార్'ను చిరస్థాయిగా నిలబెట్టింది. అయితే 2009 సెప్టెంబర్ 2న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన కన్నుమూశారు. ఆయన మృతికి నేటితో పదిహేడేళ్లు పూర్తయ్యాయి.వైఎస్సార్‌ను స్మరించుకుంటూ తెలుగు రాష్ట్రాల్లో నివాళులర్పిస్తున్నారు. ఇటు వైఎస్సార్ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఆయన అడుగుజాడల్లోనే సంక్షేమానికి పెద్దపీట వేశారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ఏపీకి ముఖ్యమంత్రిగా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, వివిధ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు.

# రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)
కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

# జేఎన్టీయూలో నూతన హాస్టళ్లను ప్రారంభించిన మంత్రి లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)
విద్యార్థులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ సీఎస్ఆర్కే ప్రసాద్, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# తిరుపతిలో జరిగిన అండర్ 17 బాలికల హాకీ పోటీల్లో కాకినాడ జిల్లాకు రెండవ స్థానం





**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 02:** గత నెల 22 నుండి 29 వరకు తిరుపతిలో జరిగిన అమరావతి హాకీ ఛాంపియన్షిప్ పోటీల్లో ఆడిన కాకినాడ జిల్లా నుండి కాకినాడ హాకీ టీంకు ద్వితీయ స్థానం లభించింది. ఈ సందర్భంగా టీం కోచ్ పచ్చిపాల హారిక, మాట్లాడుతూ తాను న్యూస్ సెంచరీ స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నానని కాకినాడ జిల్లా నుండి అండర్ 17 బాలికల విభాగానికి తాను ప్రాతినిధ్యం వహించి ఎంతో కష్టపడి తమ టీం మొదటి స్థానం కైవసం చేసుకోవడానికి ప్రయత్నం చేయగా రెండవ స్థానం లభించిందని రానున్న కాలంలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ టీం మీకు క్రీడా శాఖ మంత్రి మండవల్లి రాంప్రసాద్ రెడ్డి జ్ఞాపకలను అందజేశారని ఆమె తెలిపారు.

# డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి ఘన నివాళులు



**దేవనకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 02:**–దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండల కేంద్రంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్, జెడ్పీటీసీ కిట్టు (రామకృష్ణ) ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్ అందించిన ప్రజా సేవలు, సంక్షేమ పథకాలు, రైతుల సంక్షేమం కోసం చేసిన కృషి, సాగునీటి రంగానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్సీపీ వాలంటరీ వింగ్ సంయుక్త కార్యదర్శి కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధితో పాటు రైతులకు సాగునీరు అందించాలనే సంకల్పంతో మహానేత వైఎస్సార్ జలయజ్ఞం ద్వారా అనేక సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ముఖ్యంగా వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వైఎస్సార్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో హంపిరెడ్డి, లుడుంబా, వైఎస్సార్సీపీ యువ నాయకులు దేవేంద్ర, మహేష్, కూకటికొండ వీరేశ్‌తో పాటు పలువురు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

### - పెండింగ్ బకాయిల చెల్లింపుల కోసం రెండో రోజు నిరసన




**దేవనకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 02:**–ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంతో పాటు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఉద్యమంలో భాగంగా బుధవారం రెండో రోజు నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కలెక్టరేట్లలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. 'సీఎం సార్.. మా డబ్బులు మాకు ఇవ్వండి' అనే నినాదాన్ని ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్లలో వాట్సాప్ డీపీలు, స్టేటస్‌లుగా పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 5వ తేదీ వరకు రాష్ట్ర, జిల్లా, డివిజన్ కార్యాలయాల వద్ద భోజన విరామ సమయంలో ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు ఉద్యమ కార్యాచరణను రూపొందించి, 11వ తేదీన విజయవాడతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశాలకు అన్ని ట్రేడ్ యూనియన్లు, ఉద్యోగ సంఘాలను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులంతా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైకే రామేశ్వర్ రెడ్డి, మల్లికార్జున, రవి తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలూరులో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఆలూరు మన జన ప్రగతి సెప్టెంబర్ 02:**–ఆలూరు పట్టణంలో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, జనసేన పార్టీ ఇన్‌చార్జి తెర్నేకల్ వెంకప్ప, ఐటీ కోఆర్డినేటర్ రంజిత్ పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ బి. సరోజతో పాటు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# కర్నూలును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుదాం

### - 30 ఎలక్ట్రిక్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 02:**–కర్నూలు నగరంలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టం చేయడంతో పాటు, ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించడం, తడిపొడి చెత్తను మూలంలోనే వేరు చేయించడం వంటి చర్యల ద్వారా కర్నూలును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుదామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. బుధవారం కొండారెడ్డి బురుజు వద్ద రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు నగరపాలక సంస్థకు మంజూరు చేసిన 30 ఎలక్ట్రిక్ ఆటోలను జిల్లా కలెక్టర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టీ.జీ. భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చెత్తపై పన్ను విధించడంతో పాటు, చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి చెత్తపై పన్నును రద్దు చేశామని తెలిపారు. ఇంధనంతో నడిచే వాహనాలకు బదులుగా ఎలక్ట్రిక్ ఆటోల ద్వారా పర్యావరణహితంగా చెత్త సేకరణకు శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు నగరపాలక సంస్థకు 91 ఎలక్ట్రిక్ ఆటోలను మంజూరు చేసిందని, అందులో తొలి విడతగా 30 ఎలక్ట్రిక్ ఆటోలు అందుబాటులోకి వచ్చాయని, త్వరలో మిగిలిన ఆటోలు వస్తాయన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని, కమిషనర్ చల్లా ఓబులేసు నేతృత్వంలోని యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని అభినందించారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన ఘన వ్యర్థాలను సైతం బయోమైనింగ్ ప్రక్రియ ద్వారా శాస్త్రీయ పద్ధతిలో తొలగించే చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ మంత్రి టీ.జీ. భరత్ చొరవతో కర్నూలు నగరంలో పారిశుధ్య నిర్వహణలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య, వ్యర్థ పదార్థాల నిర్వహణపై శాస్త్రీయ పద్ధతిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.పర్వీన్ బాను, నగరపాలక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోశాలలో పీఎండీఎస్ సాగు విధానంలో పచ్చి మేత సాగు: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 02:**–గోశాలలో పీఎండీఎస్ సాగు విధానంలో పచ్చి మేత సాగు చేసి ఆవులకు అందించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం కర్నూలు నగరంలోని గోశాలలో ఆవులకు నాణ్యమైన పచ్చిమేత అందించేందుకు పీఎండీఎస్ విధానంలో సాగు చేసిన పంటను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోశాల నిర్వాహకుల సహకారంతో గోశాల ప్రాంగణంలోని 4 ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయ శాఖ అధికారులు పీఎండీఎస్ విధానంలో 15 రకాల విత్తనాలను నాటి పచ్చి మేత సాగుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పచ్చి మేత సాగును పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. గోశాలలో ప్రస్తుతం సుమారు 1,100 ఆవులు ఉన్నాయని, పీఎండీఎస్ విధానంలో సాగు చేసి పచ్చిగడ్డి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో జిల్లాలో పీఎండీఎస్ సాగు విధానాన్ని ప్రోత్సహించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో 156224 ఎకరాల్లో పిఎండిఎస్ సాగు చేయించినట్లు కలెక్టర్ తెలిపారు. పీఎండిఎస్ నవధాన్యాల సాగు నుండి వచ్చిన మేతను గోశాలలో ఉన్న ఆవులకు ఉపయోగించడం జరుగుతుందని, ఆ మేతను తినడం వల్ల గోవులు ఆరోగ్యంగా ఉంటాయని, గోవులకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. పి యం డి ఎస్ నవధాన్యాల సాగు చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, రైతులు ఈ విధానంలో పంటలు సాగుచేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో నాచురల్ ఫార్మింగ్ అధికారి మాధురి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి డా.రాజశేఖర్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో 'ఎడుఫేసేతు' – విద్యార్థులకు డిజిటల్ విద్య




**కూకట్ పల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 02:**–దివ్యాంగులకు చేయూతవిద్య, సాధికారత, సామాజిక సంక్షేమ రంగాల్లో సేవలను అందించాలనే లక్ష్యంతో అంజలి పీచార తన స్వచ్ఛంద సేవకుల బృందంతో కలిసి నడిపిస్తున్న 'సేతు' కార్యక్రమం ద్వారా ఎడుఫే ముందుకు సాగుతోంది. 'సేతు' అంటే వారధి. ఆ పేరుకు తగ్గట్టుగానే సహాయం అవసరమైన వ్యక్తులు, విద్యాసంస్థలను సహాయం చేయాలనుకునే దాతలు, శ్రేయోభిలాషులతో అనుసంధానించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. అవసరమైన విద్యార్థులకు డిజిటల్ విద్యగత కొన్నేళ్లుగా 'సేతు' ప్రాజెక్ట్ కింద అనేక శిశు మందిర్ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు డిజిటల్ విద్యను చేరువ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సమీపంలోని దిండిగుల్ ప్రాంతంలోని ఒక పాఠశాలకు కంప్యూటర్లు, సంబంధిత పరికరాలను అందించి విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ అవకాశాలను పెంచారు. ఇటీవల అంజలి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలకు కూడా విస్తరించారు. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా చిన్నగుమ్మడవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ల్యాప్‌టాప్‌లను అందించారు. అవసరమైన మరికొన్ని పాఠశాలలకు కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తున్నారు. పాఠశాలల్లోనే సాంకేతిక వనరులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థుల మధ్య ఉన్న డిజిటల్ అవకాశాల అంతరాన్ని తగ్గించేందుకు సేతు కృషి చేస్తోంది. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలతో చేయూత సేతు సేవలు విద్యారంగానికే పరిమితం కావడం లేదు. భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ సహకారంతో శారీరక వైకల్యం ఉన్నవారికి కృత్రిమ అవయవాలు అందించే కార్యక్రమానికి కూడా సేతు మద్దతు అందిస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా దాతల సహాయాన్ని అవసరమైన లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరవేయగలుగుతున్నారు. కృత్రిమ అవయవాలు లబ్ధిదారులకు కదలికతో పాటు స్వావలంబన, ఆత్మవిశ్వాసం, రోజువారీ జీవితంలో మరింత స్వతంత్రతను అందించగలవు. అంజలి అవుట్ రీచ్‌కు అట్లాంటా వైద్యుల స్పందనసేతు కార్యక్రమాల విస్తరణలో అంజలి స్వయంగా చేపట్టిన అవుట్‌రీచ్ కీలక పాత్ర పోషిస్తోంది. కార్యక్రమాలు, లబ్ధిదారుల అవసరాలు, విరాళాలు ఎలా ఉపయోగపడతాయనే విషయాలను వివరిస్తూ ఆమె రూపొందించిన వీడియో సందేశాలువిస్తృతంగా చేరాయి. ఈ ప్రయత్నాలకు అమెరికాలోని అట్లాంటాకు చెందిన వైద్యుల నుంచి మంచి స్పందన లభించి, పలువురు సేతు కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించారు.

# రాష్ట్ర రాజకీయాల్లో అసలైన నాయకులు ఇద్దరే ఎన్టీఆర్,వైయస్సార్.

**ఆదోని మనం జనప్రగతి సెప్టెంబర్ 02:**–ఈ రాష్ట్ర రాజకీయాల్లో అసలైన నాయకులు ఇద్దరేనని, వారిలో ఒకరు దివంగత ఎన్టీ రామారావు కాగా, మరొకరు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. వారిద్దరూ సొంతంగా పార్టీలు స్థాపించి, ప్రజాబలంతో ముఖ్యమంత్రులుగా ఎదిగిన ధీరులని అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా ఆదోనిలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం మీదుగా మెయిన్ హాస్పిటల్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వెన్నుపోటు రాజకీయాలతో, ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకుని, కూటములుగా ఏర్పడి మాత్రమే అధికారంలోకి వచ్చారని విమర్శించారు. చంద్రబాబుకు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము, ధైర్యం ఎప్పుడూ లేవని, ఇప్పటికైనా సింగిల్‌గా పోటీ చేయగలరా అని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దేవా, మైనార్టీ నాయకులు షఫీ, ఫయాజ్ అహ్మద్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
03- 09 - 2026

# లింగాలలో వైఎస్ఆర్‌కు 17వ వర్ధంతి నివాళులు



**లింగాల మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**మండల పరిధిలోని వైకాపా పార్టీ కార్యకర్తలు, నాయకులు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. మండల కేంద్రమైన లింగాలలోని బస్టాండ్ వద్ద ఉన్నటువంటి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి బుధవారం నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పులివెందులలోని వైయస్సార్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల సొసైటీ మాజీ అధ్యక్షులు ఏవి శ్రీనివాస్ రెడ్డి ,విజయ్ కుమార్ రెడ్డి, నీలకంఠారెడ్డి, రామచంద్రారెడ్డి ,బాలచెన్నారెడ్డి ,చంద్రమోహన్ రెడ్డి,శివ శంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రమణారెడ్డి జూల్ వాకర్ ,రామయ్య శ్రీరాములు రెడ్డి,చెన్నకేశవరెడ్డి, రహంతుల్లా అగ్రహారం రవి,అర్షద్ సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మరెడ్డి పట్టాభిరామ్‌కు ఘన స్వాగతం



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ద్వారా కర్నూలు నగరపాలక సంస్థకు మంజూరు చేసిన ఈ–ఆటోల ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మరెడ్డి పట్టాభిరామ్‌ను పుల్లూరు టోల్ ప్లాజా వద్ద నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన ఆటోలను ప్రారంభించడానికి ఆయన అక్కడ కు వెళ్లారు.

# యువతే దేశ భవిష్యత్తు.. క్రీడలే యువతకు బలం



**కడప మన జనప్రగతి సెప్టెంబరు 02:–**భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం యూత్ కన్వీనర్ నరేంద్ర బాబు అధ్యక్షతన వల్లెలవారిపల్లె క్రీడా మైదానంలో యాదవ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు తాగునీరు, క్రికెట్ బంతులను, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ట్రోఫీని భారత చైతన్య యువజన పార్టీ కన్వీనర్ తోడేటి నరేంద్ర యాదవ్ స్పాన్సర్‌గా అందజేస్తున్నారు. యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, యువతలో ఐక్యతను బలోపేతం చేయడం లక్ష్యంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందుతుందని పేర్కొన్నారు.

# రౌడీషీటర్లకు సీఐ షేక్ చాంద్ బాషా కౌన్సెలింగ్



**చెన్నూరు మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో బుధవారం రౌడీషీటర్లకు సీఐ షేక్ చాంద్ బాషా కౌన్సెలింగ్ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రౌడీషీటర్లను స్టేషన్‌కు పిలిపించి, వారి ప్రవర్తనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరూ ఎలాంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ప్రశాంత వాతావరణానికి సహకరించాలని సూచించారు.

# 4న చెన్నూరులో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**• "గోవర్ధనమ్ " ఆలయ వసతి గదుల ప్రారంభం**




**చెన్నూరు మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**చెన్నూరు సీతారామనామ సంకీర్తన క్షేత్రంలో ఈ నెల 4వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలతో పాటు "గోవర్ధనం" ఆలయ వసతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ వ్యవస్థాపకులు కీర్తిశేషులు పూజ్యశ్రీ భక్త రామదాసు స్వామివారి ఆశీస్సులతో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 3 గంటలకు గోవర్ధనం వసతి గదుల సముదాయంలో గృహప్రవేశ పూజ, గణపతి పూజ, వాస్తు హోమం, గోప్రవేశం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు విష్ణు సహస్రనామ పారాయణం, అనంతరం గోపూజ చేపడతారు. ఉదయం 9.30 గంటలకు గోవర్ధనం గృహప్రవేశ కార్యక్రమాన్ని అంచలానందాశ్రమం, తోటలోపల్లి, బ్రహ్మంగారిమఠం పూజ్యశ్రీ విరిజానంద స్వామి ప్రారంభిస్తారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పూజ్యశ్రీ తురి ఆనంద స్వామి, విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ దక్షిణ విభాగం కార్యదర్శి కాకర్ల రాముడు, ఆంధ్రప్రదేశ్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్. రామచంద్రారెడ్డి, పూజ్యశ్రీ మాధవ స్వామి తదితరుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ఉపన్యాస కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుంది. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ప్రభుత్వ అవార్డు గ్రహీత ఎన్. వీరలక్ష్మి శిష్య బృందం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ లీలలు నృత్య, సంగీత కార్యక్రమం నిర్వహిస్తారు. రాత్రి 9 గంటల నుంచి 12 గంటల వరకు పూజ్యశ్రీ రామదాసు స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో భగవన్నామ సంకీర్తన కొనసాగుతుంది. అర్ధరాత్రి 12 గంటలకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, తీర్థ ప్రసాద వితరణతో కార్యక్రమాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా జనసేనుడి జన్మదిన వేడుకలు

**- జనసేన నాయకులు జీవీ రమణ, తుంగా రమణయ్య**



**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**కడప నగరంలో జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన నాయకులు జీవీ రమణ, తుంగా రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తర్వాత బైక్ ర్యాలీ నిర్వహించి నగరంలో సందడి చేశారు. ఐఎంఏ హాల్లో భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాష్ట్రానికే పరిమితమైన నాయకుడు కాదని, దేశానికి సేవ చేసే నాయకుడని అన్నారు. పార్టీలు ముఖ్యం కాదని, ప్రజలే ముఖ్యమనే సిద్ధాంతంతో పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని తెలిపారు. త్వరలోనే తమ నాయకుడు పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ఆకాంక్షించారు. బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదల పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి వారి సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు కలగాలని, మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పన్నగారి రాజగోపాల్, ఆకుల గోపి రంజిత్, తోట సుమన్, వినయ్ కుమార్, హుస్సేన్, ఆకుల స్వరూప్, ఉంగరాల విజయ్‌తో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా ఎదిగితేనే సమాజ ప్రగతి: కలెక్టర్






**జమ్మలమడుగు, మన జనప్రగతి సెప్టెంబరు 02:–** మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడంతో పాటు ఆరోగ్యం, విద్య, భద్రతపై అవగాహన పెంచుకున్నప్పుడే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. జమ్మలమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డీఆర్డీఏ, మెప్మా, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మహిళాబాగు సంభాషణ' కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సి. ఆదినారాయణరెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో ముఖాముఖి నిర్వహించి ఆరోగ్యం, పోషకాహారం, బాలికల విద్య, బాల్య వివాహాల నివారణ, స్వయం సహాయక సంఘాలు, బ్యాంకు రుణాలు, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కల్పించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా జిల్లాలో మహిళలకు సుమారు రూ. 2,200 కోట్ల రుణాలు అందించగా, వాటి ద్వారా రూ. 5 వేల కోట్ల మేర ఆర్థిక కార్యకలాపాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రుణాలను కేవలం తిరిగి చెల్లించడానికే కాకుండా పెట్టుబడులుగా మలచుకుని వ్యాపారాలను అభివృద్ధి చేసి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని, పోషకాహారానికి కుటుంబాల్లో సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బాలికల చదువును మధ్యలో ఆపి బాల్య వివాహాలు చేయకుండా ఉన్నత విద్యకు ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. జమ్మలమడుగు ప్రాంతంలో రానున్న పరిశ్రమలు, ప్రాజెక్టులు, గండికోట పర్యాటక అభివృద్ధితో యువత, మహిళలకు ఉద్యోగ, వ్యాపార అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో అనస్థీషియా వైద్యుని నియమిస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యే సి. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, స్వయం సహాయక సంఘాల రుణాలు, జీవనోపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో మహిళా లబ్ధిదారులకు శ్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన మెగా చెక్కును కలెక్టర్, ఎమ్మెల్యే అందజేశారు. 'మన లెక్కలుమన డబ్బులు' కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో శిరీష, ఐసీడీఎస్ పీడీ రమాదేవి, ఎల్‌డీఎం జనార్దన్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీఆర్డీఏ, మెప్మా, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సిద్దవటంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**• సేవా కార్యక్రమాలతో జనసేన నాయకులు, అభిమానుల సందడి**





**సిద్ధవటం మన జనప్రగతి సెప్టెంబరు 02:–**జనసేన పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు సిద్ధవటం మండలంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ ఆధ్వర్యంలో రాజంపేటలో నిర్వహించిన మహా బైక్ ర్యాలీకి మండలం నుంచి వందలాది మంది యువకులు తరలివెళ్లారు. జనసేన పార్టీ రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి రాటాల రామయ్య ఆధ్వర్యంలో ఉప్పరపల్లె గిరిజనుల కాలనీలో మహిళల సమక్షంలో డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం గిరిజన మహిళలకు చీరలను కానుకగా అందజేశారు. పార్వతీపురం గ్రామంలోని ఎస్.పి.బి.వి.డి. సభా హైస్కూల్‌లో విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాటాల రామయ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన నాయకుడని, ఉపముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్, అటవీశాఖ వంటి కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు చిన్ననాటి నుంచే సేవా గుణాన్ని అలవరచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, యాగల చంద్రకాంత్, వర్ది వినోద్, పుత్తా సుధీర్ రాయల్, మా భాష, వెంకటేశు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




**రాజంపేట మన జనప్రగతి సెప్టెంబరు 02:–**జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజంపేటలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి తోట కళ్యాణ మండపం వరకు సుమారు 600700 బైకులతో భారీ ర్యాలీ చేపట్టారు. ర్యాలీ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు, పొట్టి శ్రీరాములు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తోట కళ్యాణ మండపంలో 55 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజాసేవకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.


# రామనపల్లె పాఠశాల విద్యార్థులు వరస ఆటల పోటీల్లో ప్రతిభ అవార్డులు

**• ఫిజికల్ డైరెక్టర్ గణేష్ బాబు,ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరికి ఘన సన్మానం**

**చెన్నూరు మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**చెన్నూరు మండలం,రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత కొద్ది సంవత్సరాలుగా విద్యార్థులు వివిధ ఆట పోటీలలో ప్రతిభ కనపరుస్తూ అవార్డులు వస్తుండడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఫిజికల్ డైరెక్టర్ గణేష్ బాబు జిల్లా పరిషత్ హై స్కూల్ రామనపల్లి ప్రధానోపాధ్యాయురాలు పి ఉమామహేశ్వరి ఇరువురిని బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పి ఉమామహేశ్వరి మాట్లాడుతూ పిల్లలను వివిధ కొత్త రకాల గేమ్లలో మన ఫిజికల్ డైరెక్టర్ మన స్కూల్ నందు కొత్త గేమ్స్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వాటిపై తర్ఫీదు ఇవ్వడం తద్వారా పిల్లలు రాష్ట్రస్థాయికి మరియు జాతీయస్థాయికి వెళ్లడం ఫిజికల్ డైరెక్టర్ మరియు మా పిల్లలు చేసిన కృషి ఫలితం అని తెలిపారు. పిల్లలు తర్ఫీదు పొందిన గేములు ఘట్కా,స్విమ్మింగ్,మాల్కం,మోడ్రన్ పెంటాతిలియన్, రబ్బీ, ఫుట్బాల్, బ్యాట్మెంటన్, టెన్నిస్, స్విమ్మింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, మరియు నెట్ బాల్ ఇంకా కొన్ని కొత్త రకాల గేమ్లు పాటిస్పేట్ చేయడం మా పిల్లల కృషికి నిదర్శనం ఆమె అన్నారు,ఈ సన్మాన కార్యక్రమం లో ఫిజికల్ డైరెక్టర్ పోలంకి గణేష్ బాబు మాట్లాడుతూ జడ్పిహెచ్ఎస్ రామన్నపల్లి విద్యార్థులు గేమ్స్ లో ఇంట్రెస్ట్ చూపడం మరియు కొత్త గేమ్ వారికి నేర్పించడం వారు గేములపై చూపిన ఇంట్రెస్ట్ ఫలితమే ఈరోజు ఈ ఫలితాలు సాధించాము. అలాగే మా ప్రధాన ఉపాధ్యాయులు గారు శ్రీ పి శ్రీమతి పి ఉమామహేశ్వరి మాకు సపోర్ట్ చేయడం వల్ల చాలా వరకు అన్నిట్లో కూడా విజయాలు సాధించాము. రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ మంది పిల్లలను గేమ్స్ ఆడిచ్చి ఎక్కువ ఫలితాలు తీసుకొచ్చేదానికి కృషి చేస్తామని పోలంకి గణేష్ బాబు గారు తెలిపారు.



# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ఉరవకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 02:-**జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఉరవకొండ నియోజకవర్గంలో జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో ఉరవకొండ మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.ముందుగా ఎమ్మార్వో కార్యాలయం వద్ద జనసేన సభ నిర్వహించి, అనంతరం నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్, బస్టాండ్, బైపాస్, కనేకల్ క్రాస్, అయ్యప్ప స్వామి ఆలయం, పాత ఊరు టవర్ క్లాక్, కవిత హోటల్ సర్కిల్ మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.100కు పైగా ద్విచక్ర వాహనాలతో సాగిన ర్యాలీతో ఉరవకొండ వీధులు జనసేన నినాదాలతో మారుమోగాయి. కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని కార్యకర్తలకు వినిపించారు. ర్యాలీని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు గౌతమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన నాయకులు, కార్యకర్తలు సమష్టిగా సిద్ధమై పార్టీ బలాన్ని నిరూపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, వజ్రకరూరు కేశవ్, విడపనకల్ గోపాల్, బెలుగుప్ప సుధీర్, మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ నాగరాజు, మండల నాయకులు మధు, మణికుమార్, అనిల్, శివ, రాము, సాయి, ధనుంజయ, నీలకంఠ, రమణ, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.జనసేన మండల కన్వీనర్లు, మండల కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, యువత, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పీటికాపురానికి భారీగా తరలి వెళ్లిన జనసైనికులు వీర మహిళలు





**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 02:-**రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను పిఠాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా అన్ని నియోజకవర్గాల నుండి నుంచి జనసైనికులు వీర మహిళలు భారీ ఎత్తున ర్యాలీగా మోటార్ సైకిల్ పై సందడి చేస్తూ బయలుదేరి వెళ్లారు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఇంటి వద్ద నుండి భారీగా బయలుదేరి వెళ్లారు. అలాగే కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ నేతృత్వంలో పిఠాపురానికి వెళ్లారు. కాకినాడ - పిఠాపురం మధ్య బ్యానర్లు, ఫ్లెక్సీలు పవన్ ఫోటోలతో అలంకరించారు.పిఠాపురంలోని ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు రాష్ట్ర యువజన సంఘాన్ని ప్రారంభిస్తున్నట్లు దానికి సంబంధించిన లోగోను స్క్రీన్ పై చూపించగా జన సైనికులలో ఆనందం వెల్లువెత్తింది. "జనసేన జై కొట్టు" అనే నినాదంతో యువజన సంఘం అన్ని రంగాల్లోని ఉంటున్న జనసైనికులకు అధిక భాగస్వామి కల్పిస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వేదిక పైన ప్రకటించారు. సుదూర ప్రాంతాల నుంచి వేడుకలు హాజరైన వారందరికీ మనోహర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేట్ చైర్మన్ తోట సుధీర్, కవుడ చైర్మన్ తలాటం సత్య , తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కన్నీరు తుడవడమే పవన్ కళ్యాణ్ లక్ష్యం: మంత్రి దుర్గేష్



**నిడదవోలు,మన జనప్రగతి సెప్టెంబర్ 02:-** జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను నిడదవోలు నియోజకవర్గంలో మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ బైక్ ర్యాలీలో మంత్రి స్వయంగా బైక్ నడిపారు. అనంతరం రోటరీ క్లబ్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శంకరావురం హృదయాలయంలో దివ్యాంగ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి, మొక్కలు నాటారు. జనసేన యువజన విభాగం 'జై కొట్టు' లోగో ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి వీక్షించారు. కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. పేదవాడి కంట కన్నీరు రాకుండా, వారి జీవితాల్లో చిరునవ్వులు చూడటమే పవన్ కళ్యాణ్ లక్ష్యమన్నారు. జనసేన ప్రజాసేవే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. పవన్ కళ్యాణ్ చొరవతో నిడదవోలు నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని, ఇప్పటివరకు రూ.500 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, కూటమి ధర్మాన్ని పాటిస్తూ క్షేత్రస్థాయిలో జనసేనను మరింత బలోపేతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. నిడదవోలును 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.



# మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో మూడు గ్రామాల్లో తీరిన తాగునీటి సమస్య




**ధర్మవరం,మన జనప్రగతి సెప్టెంబర్ 02: -** ధర్మవరం మండలంలోని ఓబుళనాయునిపల్లి, కుణుతూరు, చిగిచెర్ల గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యపై మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తక్షణం స్పందించారు. ఆయన ఆదేశాలతో అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించారు.ఓబుళనాయునిపల్లిలో గ్రామపంచాయతీ నిధుల నుంచి సుమారు రూ.35 వేలతో కొత్త మోటార్ పంపును ఏర్పాటు చేశారు. కుణుతూరులో పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేపట్టగా, చిగిచెర్లలోనూ అవసరమైన చర్యలు తీసుకుని మూడు గ్రామాల్లో తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు.ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ధర్మవరం నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటామని నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఆర్వో మురళీధర్, డీఈ శాంతన్న, ఏఈ వెంకటేష్, పంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గోదావరి జలాలతో ఉత్తరాంధ్ర జలస్వప్నం సాకారం



**అనకాపల్లి/కోటబొమ్మాళి,మన జనప్రగతి సెప్టెంబర్ 02:-** పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి జిల్లాకు చేరుకోవడం ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల జలస్వప్నానికి తొలి అడుగని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పం, నిరంతర పర్యవేక్షణతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రెండేళ్లలో క్లిష్టమైన ఇంజినీరింగ్ పనులను పూర్తి చేసి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకొచ్చిందని మంత్రి తెలిపారు. అనకాపల్లి, విశాఖ జిల్లాలకు సాగు, తాగునీరు, పరిశ్రమల అవసరాలకు 23.44 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని చెప్పారు.అనకాపల్లితో ప్రారంభమైన గోదావరి జలాల ప్రయాణం విజయనగరం మీదుగా శ్రీకాకుళం చివరి ఆయకట్టు వరకు చేరి ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేయాలన్నదే తమ లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనులను రికార్డు వేగంతో పూర్తి చేసిన ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

# బీసీ హాస్టళ్లలో పరిశుభ్రతకు రూ.6 కోట్లతో శానిటరీ కిట్లు



**విజయవాడ,మన జనప్రగతి సెప్టెంబర్ 02:-** బీసీ హాస్టళ్లలో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం రూ.6 కోట్లతో శానిటరీ కిట్లను అందిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు.విజయవాడ గుణదలలోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో శానిటరీ కిట్లను సిబ్బందికి మంత్రి పంపిణీ చేశారు. ఒక్కో కిట్‌లో 11 రకాల శానిటేషన్ సామగ్రి ఉంటుందని తెలిపారు. హాస్టళ్లలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,200 మంది శానిటేషన్ సిబ్బందిని నియమించామని, దాదాపు 1,100 కొత్త టాయిలెట్లను నిర్మించామని చెప్పారు.బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాబోయే టెన్త్, ఇంటర్ పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. డైట్ ఛార్జీలను 10 శాతం పెంచడంతో పాటు హాస్టళ్లలో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మంత్రి విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, హాస్టల్‌లోని వసతులను పరిశీలించారు.

# నోటీసు దారులతో మమేకమై విచారణ పూర్తి చేయండి



**తిరుపతి, మన జనప్రగతి సెప్టెంబర్ 02: -** ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో నోటీసులు అందుకున్న వారికి పూర్తి వివరాలు తెలియజేసి త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని 167-తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు.బుధవారం నగరంలోని పలు వార్డు సచివాలయాల్లో జరుగుతున్న నోటీసుల విచారణను ఆయన పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 10 వరకు పొడిగించినట్లు తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో పోలింగ్ కేంద్రానికి రాలేని వారి విచారణను ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలని సూచించారు.ఓటర్లు సమర్పించే ధ్రువీకరణ పత్రాలు, ఎన్యుమరేషన్ ఫారాలు, రసీదులు, విచారణ నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి సక్రమంగా ఫైలింగ్ చేయాలని ఆదేశించారు. ఫారం-6, 7, 8 దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణకు సెప్టెంబర్ 10 వరకు, పరిష్కారానికి అక్టోబర్ 5 వరకు గడువు ఉందని జయకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కడప కాంగ్రెస్ నేతలు వైయస్సార్‌కు ఘననివాళి

**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 02:-**దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందిమండలం వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.పేదలు,రైతులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన కృషిని నాయకులు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్రతోటి విజయ్‌కుమార్,సయ్యద్ కాజా మైనుద్దీన్,చెన్నూరు అబ్బాస్,అబ్దుల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: మంత్రి దుర్గేష్



**రాజమహేంద్రవరం,మన జనప్రగతి సెప్టెంబర్ 02:-** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని కాతేరు, కడియంలలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కడియంలో చిరు సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించి, రక్తదానం చేసిన యువతను అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ కేటాయించిన శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తూ గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారని తెలిపారు. యువత అభివృద్ధే లక్ష్యంగా 'జై కొట్టు' కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలనా అనుభవం, పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు.

# డీటీసీలో ఆధునీకరించిన కంప్యూటర్ ల్యాబ్, నూతన వేదిక ప్రారంభం

**కడప,మన జనప్రగతి సెప్టెంబర్ 02:-** జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డీటీసీ)లో ఆధునీకరించిన కంప్యూటర్ ల్యాబ్, నూతన వేదికను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆధునిక పోలీసింగ్‌కు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాలతో కూడిన శిక్షణ పోలీస్ సిబ్బందికి అవసరమన్నారు. తొమ్మిది నెలలపాటు కానిస్టేబుల్ శిక్షణ పొందుతున్న సిబ్బందికి నాణ్యమైన శిక్షణ అందిస్తున్న డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం బృందాన్ని అభినందించారు.శిక్షణలో ఆధునిక సాంకేతికతను మరింతగా వినియోగించి, ప్రజల భద్రత, శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహించేలా సిబ్బందిని తీర్చిదిద్దాలని సూచించారు. త్వరలో జరగనున్న పాసింగ్ అవుట్ పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలిస్తానని తెలిపారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ప్రకాష్ బాబు, బి.రమణయ్య, డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం, పోలీస్ అధికారులు, శిక్షణా సిబ్బంది, ట్రైనీ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



మనజనప్రగతి

03- 09 - 2026

## సాంకేతిక పరికరాలతో మోసపూరిత పేకాట ముఠా అరెస్ట్




**బద్వేల్,మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** ఆధునిక సాంకేతిక పరికరాలతో మోసపూరితంగా పేకాట ఆడుతూ, అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న తొమ్మిది మంది సభ్యుల ముఠాను బద్వేల్ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసినట్లు మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్రప్రసాద్ తెలిపారు.బద్వేల్‌లోని రామాంజనేయనగర్, తెలుగు గంగ బాటరీ రోడ్డులోని ఓ ఇంటిపై సెప్టెంబర్ 1న పోలీసులు దాడి చేశారు. నిందితులు విద్యుత్ ఆధారిత స్కాన్ పరికరాలు, బ్లూటూత్, డిజిటల్ ఇయర్ పరికరాల సహాయంతో పేకాటలో వచ్చే కార్డులను ముందుగానే గుర్తించి మోసపూరితంగా 'మంగతాయ్' ఆడుతున్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి తొమ్మిది మందిని అరెస్ట్ చేసి విచారణ చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా



**పత్తికొండ మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 55వ జన్మదినం సందర్భంగా పత్తికొండలో జనసేన పార్టీ ఇన్‌చార్జి సీజీ రాజశేఖర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడేలా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.అనంతరం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రసారమైన కార్యక్రమాన్ని వీక్షించి, కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ నాయకులు వీరేష్, గోవర్ధన్ నాయుడు, శంకరయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు. జనసేన పార్టీ కర్నూలు జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు వైపీ క్రాంతికుమార్, గోవిందు, పత్తికొండ తాలూకా మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ వడ్డే వీరేష్, జాయింట్ కన్వీనర్ జయరాం, రామకృష్ణ, ఖాజా, రాజు, వలి, నాగార్జున, స్పోక్స్‌పర్సన్ ఇస్మాయిల్, కంబగిరి, నరేష్, చిరంజీవి, గద్దల రాజు, అశోక్, కృష్ణగిరి మండలానికి చెందిన ఖాదర్వల్లి, పులిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అభిమానులు ప్రతి ఒక్కరికీ సీజీ రాజశేఖర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా



**అమరావతి మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** చేనేత కార్మికులపై పెట్టుబడి భారం తగ్గించేందుకు నూలును పెట్టుబడిగా రుణ రూపంలో సరఫరా చేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అధికారులను ఆదేశించారు. చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సచివాలయంలో చేనేత, జౌళి శాఖ, ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. నేతన్నల సేవలో పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న 36,632 మందిలో అర్హులను పది రోజుల్లో గుర్తించి, వీలైనంత త్వరగా రెండో విడత ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. తొలి విడతలో 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున సాయం అందించినట్లు తెలిపారు.ఆప్కో, లేపాక్షి షోరూమ్‌లలో చేనేత, హస్తకళా ఉత్పత్తుల విక్రయాలను పెంచాలని, పండగల సందర్భంగా డిస్కౌంట్ సేల్స్ నిర్వహించాలని సూచించారు. ఈ నెల 6న పెనుకొండలో ఆప్కో షోరూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, భోగాపురం ఎయిర్‌పోర్టులోనూ షోరూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు ద్వారా అందించే స్వయం ఉపాధి యూనిట్లపై గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని మంత్రి సవిత సూచించారు.

## మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డినీ కలిసిన చల్లా సునీల్ కుమార్

● పట్రా కులస్తులకు పార్టీలో సముచిత స్థానం కల్పించాలి



**పులివెందుల మన జనప్రగతి సెప్టెంబర్ 02** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ బుధవారం ఉదయం పులివెందుల లోని ఆయన క్యాంప్ కార్యాలయం నందు కడప జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు,ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.వైఎస్ఆర్ 17 వ వర్ధంతి లో భాగంగా పులివెందుల లో 2 రోజుల పర్యటనలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ బుధవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో కడప జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు,ఆంధ్రప్రదేశ్‌పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో పట్రా కులస్తులకు వైఎస్ఆర్సీపీ పార్టీ లో సముచిత స్థానం కల్పించాలి అని ,అలాగే రాబోయే కాలంలో తమ కులం ను దృష్టిలో ఉంచుకొని తమ కులస్తులకు ఎంఎల్ఏ,ఎంపీ లు గా అవకాశం కల్పించాలి అని కోరారు.అంతే కాకుండా పట్రా కులస్తులకు రాబోయే తమ ప్రభుత్వం లో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.అందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ పార్టీ అధినేత సానుకూలం గా స్పందించినట్లు వారు తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే వేముల మండలం లో పార్టీ పరిస్థితులను వివరించారు,కడప జిల్లా లో యువజన విభాగం ఆద్వర్యం లో చేస్తున్న,చేపట్టబోయే కార్యక్రమాలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి తెలిపారు.

## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా అంధుల ఆశ్రమంలో అన్నదానం



**పులివెందుల మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పులివెందులలోని స్థానిక అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేట్ వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ కొంగనపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంధులకు అన్నదానం చేయడంతో పాటు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంఘ ఉపాధ్యక్షుడు వల్లెపు వరప్రసాద్ హాజరయ్యారు. అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మున్సిపల్ అధ్యక్షుడు కొంగనపల్లి రవికుమార్, కొంగనపల్లి మురళి, మున్సిపల్ మాజీ కో–ఆప్షన్ సభ్యుడు దాసరి చంద్రమౌళి, తొట్టంశెట్టి హరి రాయల్, దూదేకుల సంఘం అధ్యక్షుడు ఓత్తూరు రసూల్, జిల్లా చేనేత కార్యదర్శి ఈశ్వరయ్య, శివ రాయల్, శీను తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు. పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. వర్ధంతి సందర్భంగా అంధుల ఆశ్రమంలో అన్నదానం, పండ్ల పంపిణీ చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు

● జనసేన నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జనసేన సీనియర్ నేత దాసరి రవిశంకర్ వెల్లడించారు. బుధవారం స్థానిక నాల్గు రోడ్ల కూడలి నుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టి, అభిమానులు, నాయకులు మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, అభిమానుల మధ్య కోలాహలంగా ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా జనసేన యువజన విభాగం ఏర్పాటు చేసి, వీటి ఉద్దేశాలు, లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై ఎల్ఇడి స్క్రీన్ ద్వారా ఆన్లైన్ లో పార్టీ శ్రేణులకు పవన్ కళ్యాణ్ విశ్లేషించారని పేర్కొన్నారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసేందుకు జనసేన యువజన విభాగం కీలకంగా పని చేస్తోందన్నారు. నాయకులు మల్లికార్జున, శ్రీను, హరినాథ్, చెన్నకృష్ణారెడ్డి, గణేష్, వెంకటేష్, దేవరాజు, రమేష్, లోకేష్, కిరణ్, మురళి, శివ, రామాంజీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భద్రత, సైబర్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**తొండూరు మన జనప్రగతి సెప్టెంబర్ 02:–:** జిల్లా ఎస్.పి. షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పులివెందుల డి.ఎస్పీ బి. మురళి పర్యవేక్షణలో తొండూరు ఎస్.ఐ. శివ నాగిరెడ్డి ఆధ్వర్యంలో తొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మదూరు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటీవల చోటుచేసుకుంటున్న ఆలయ నేరాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఓటీపీ మోసాలు తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాధాన్యతను వివరించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు లేదా సైబర్ మోసాలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు క్రికెట్ టోర్నమెంట్



**బద్వేల్ మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో క్రీడాస్ఫూర్తి, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు భారత చైతన్య యువజన పార్టీ బద్వేల్ నియోజకవర్గం యూత్ కన్వీనర్ నరేంద్ర బాబు తెలిపారు.భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో, బద్వేల్ నియోజకవర్గం యూత్ కన్వీనర్ నరేంద్ర బాబు అధ్యక్షతన వల్లెల వారిపల్లె గ్రౌండ్‌లో యాదవ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన వాటర్, క్రికెట్ బాల్స్‌తో పాటు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ట్రోఫీని బీసీవై పార్టీ యూత్ కన్వీనర్ తోడేటి నరేంద్ర యాదవ్ స్పాన్సర్‌గా అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వం, ఆత్మవిశ్వాసం, ఐక్యత వంటి లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. యువతలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు."యువత కోసం యువతతో యువతే నాయకత్వంగా" అనే లక్ష్యంతో కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు వెల్లడించారు.

## మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు



**పత్తికొండ మన జనప్రగతి సెప్టెంబర్ 02:** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వెల్దుర్తి పాత బస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి, కృష్ణగిరి ఎంపీపీ వెంకటరామిరెడ్డి, వెల్దుర్తి జడ్పీటీసీ సుంకన్న తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు సహా అన్ని వర్గాల సంక్షేమానికి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి పేద కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తుచేశారు.రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించాలనే లక్ష్యంతో శ్రీశైలం కృష్ణా జలాలను హంద్రీనీవా ద్వారా తీసుకువచ్చేందుకు వైఎస్సార్ చేసిన కృషి ఈ ప్రాంత రైతుల ఆశలకు కొత్త ఊపిరి పోసిందన్నారు. విద్య, వైద్యం, సాగునీరు, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవితాల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు.వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపిన ఆప్యాయత, సేవాభావం నేటికీ ప్రజల హృదయాల్లో సజీవంగా ఉన్నాయని శ్రీదేవమ్మ అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి, కృష్ణగిరి మండలాల రాష్ట్ర కమిటీ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పత్తికొండ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచి చేసే కూటమిని ఆదరించాలి

● గొడ్డలి పార్టీని ఉత్తరాంధ్ర నుంచి తరిమికొట్టాలి ● గోదావరి ఎడమ కాలువ ప్రారంభ సభలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**అనకాపల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** గోదావరి జలాలు ఉత్తరాంధ్రను తాకుతున్నాయంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతే కారణమని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 2014లో ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకువస్తానని ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని తెలిపారు.పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు, పుష్కర ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించడం ఆయన ముందుచూపుకు నిదర్శనమన్నారు. ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితుల్లో ఈ రెండు పథకాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు.పోలవరం ఎడమ కాలువ నిర్మాణంలో ఐదు ప్రధాన నదులు, తొమ్మిది జాతీయ రహదారులు, 100 మీటర్ల లోతున తవ్వకాలు వంటి ఎన్నో క్లిష్టమైన పనులు చేపట్టామని చెప్పారు.గత ఐదేళ్లలో ఎడమ కాలువ పనులకు గత ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించిన మంత్రి, ఉత్తరాంధ్ర భవిష్యత్తు కోసం పనిచేసే కూటమికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేసిన గొడ్డలి పార్టీని తరిమికొట్టాలని కోరారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మారెడ్డి లతారెడ్డి




**పులివెందుల టౌన్ మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** టీడీపీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి , వేంపల్లె టీడీపీ ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , మారెడ్డి రామ్‌రెడ్డి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మారెడ్డి లత రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ రహదారుల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాల కల్పన, పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యాల విస్తరణతో పాటు పంచాయతీలను బలోపేతం చేస్తూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ గ్రామీణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. అజ్జుగుట్టు రఘునాథరెడ్డి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న పవన్ కళ్యాణ్ సేవలు అభినందనీయమని అన్నారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు భరత్ రెడ్డి, యువరాజ్,ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

మనజనప్రగతి

03- 09 - 2026

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్సార్..

**వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి**


**వేములలో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు.. ఘన నివాళులు అర్పించిన వైకాపా శ్రేణులు**

**పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా పాలన సాగించిన వైఎస్సార్**

**పులివెందుల ఆడిటోరియంలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం**

**అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు.. వైఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన సేవా కార్యక్రమం**







**వేముల మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వేముల మండలంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. వేముల మండల కేంద్రంలోని స్థానిక వైకాపా కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైకాపా మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, జడ్పీటీసీ కోకటం వెంకట భైయపిరెడ్డి, వైకాపా నాయకులు చల్ల వెంకటనారాయణ తదితరులు వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. నాగేళ్ల సాంబశివరెడ్డి మాట్లాడుతూ..వైఎస్సార్ ప్రజల కోసం చేసిన సేవలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజల సంక్షేమానికి వైఎస్సార్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. **పేదలకు ఆరోగ్యశ్రీతో భరోసా..** పేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసి ఎంతోమంది పేదలకు వైద్య భరోసా కల్పించిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందని అన్నారు. వైద్యం కోసం పేదలు ఆస్తులు అమ్ముకునే పరిస్థితి రాకూడదనే ఆలోచనతో ఆరోగ్య రంగంలో వైఎస్సార్ తీసుకొచ్చిన మార్పులు ఎంతోమంది జీవితాలకు అండగా నిలిచాయని పేర్కొన్నారు. **రైతుల సంక్షేమానికి పెద్దపీట..** రైతుల అభ్యున్నతికి వైఎస్సార్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని నాయకులు తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించడం, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం, జలయజ్ఞం ద్వారా సాగునీటి వసతులను పెంచేందుకు కృషి చేయడం వంటి కార్యక్రమాలతో రైతులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. **విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలిచిన నేత** పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కార్యక్రమాలను అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారని అన్నారు. విద్య ద్వారానే పేద కుటుంబాల జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని నమ్మిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. **వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం** వైఎస్సార్ 17వ వర్ధంతిని పురస్కరించుకుని పులివెందుల ఆడిటోరియంలో ప్రత్యేకంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రక్తదాన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో వేముల మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. నాగేళ్ల సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత రక్తదాన సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. **సేవా కార్యక్రమంతో మహానేతకు నివాళి..** వైఎస్సార్ ప్రజల కోసం సేవ చేసిన స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన వర్ధంతి సందర్భంగా రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి రక్తదానం ఎంతో ఉపయోగపడు తుందని, యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర** వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పేదల పట్ల చూపిన ఆప్యాయత, ప్రజా సేవా స్ఫూర్తి ఎప్పటికీ ప్రజల జ్ఞాపకా ల్లో నిలిచిపోతాయని నాగేళ్ల సాంబశివరెడ్డి అన్నారు.వైఎస్సార్ ఒక ముఖ్యమంత్రి మాత్రమే కాదని.. పేదల జీవితాల్లో భరోసా నింపిన మహానేత అని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మరుపురాని నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమాలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**● సంక్షేమ పథకాల రూపశిల్పి వైఎస్ఆర్ ● పేదల సంక్షేమాభివృద్ధికీ పెద్దపీట ● పేదల గుండెల్లో చిరస్థాయి నేతగా డా.వైఎస్ఆర్**



**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమ పథకాల రూపశిల్పి, దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను నాయకుల మధ్య ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం దివంగత నేత డా.వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. పేదల సంక్షేమాభివృద్ధికీ పెద్దపీట వేసి.. తెలుగు రాష్ట్రాల పేద ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా డా.వైఎస్ఆర్ నిలిచారని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం నిరంతరం కృషించి, శ్రమించిన మహోన్నత నేతగా డా.వైఎస్ఆర్ చరిత్రలో నిలిచారన్నారు. ఆయన ఆశయ సాధనే వైఎస్ఆర్సీపి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైసిపి కన్వీనర్ కల్లూరు చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, వైసిపి ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటిక చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ ప్రాంతీయ అధ్యక్షుడు చల్లా బాలాజీ, మైనార్టీ కన్వీనర్ షేక్షావలి, ఎస్సీ సెల్ కన్వీనర్, మండల కార్యదర్శి కమతం రాజా, ఎంపిటిసి సభ్యులు మణిగోపాల్ రెడ్డి, కొండయ్య, రాజ్ కుమార్, హబిబుల్లా, నాయకులు రామశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రావణ్, బికారి, అంజీ, షామీర్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ బైక్‌ల మోడిఫైడ్ సైలెన్సర్లపై పోలీసుల ఉక్కుపాదం

**- 50 సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో తొక్కించి ధ్వంసం**

**రైల్వేకోడూరు మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** రైల్వే కోడూరు పట్టణంలో అధిక శబ్దం వచ్చేలా బుల్లెట్ తదితర ద్విచక్ర వాహనాలకు అమర్చిన మోడిఫైడ్ సైలెన్సర్లపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. వాహన తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న 50 సైలెన్సర్లను బుధవారం రోడ్ రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో రైల్వేకోడూరు టౌన్ సీఐ చంద్రశేఖర్, ఎస్సై రమేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుల్లెట్ తదితర ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దం వచ్చే విధంగా అమర్చిన మోడిఫైడ్ సైలెన్సర్లను గుర్తించి తొలగించారు. కోడూరు టౌన్ సమీపంలోని లవ్ టీ స్టాల్ వద్ద ముందుగా స్వాధీనం చేసుకున్న 50 సైలెన్సర్లను రోడ్ రోలర్ సహాయంతో తొక్కించి ధ్వంసం చేశారు. మోడిఫైడ్ సైలెన్సర్ల కారణంగా శబ్ద కాలుష్యం పెరగడంతో పాటు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా అధిక శబ్దంతో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు కూడా అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇకపై వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని అధిక శబ్దంతో నడిపే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు కంపెనీ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను వినియోగించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఎలాంటి మార్పులు చేయవద్దని సూచించారు. అంతేకాకుండా 18 సంవత్సరాల లోపు కలిగిన మైనర్ బాలులకు వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి పంపవద్దని డీఎస్పీ సూచించారు అటు వచ్చిన వారిని మరియు వాహనాలు ఇచ్చిన వారిపై తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## టెలికాం నగర్‌లో జూదం ఆడుతున్న 11 మంది అరెస్ట్

**- రూ.76,270 నగదు స్వాధీనం**



**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** జిల్లా ఎస్.పి. షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు, కడప డి.ఎస్.పి. బాలస్వామి రెడ్డి సూచనలతో రిమ్స్ సి.ఐ. రాజగోపాల్ ఆధ్వర్యంలో రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టెలికాం నగర్‌లో జూదం ఆడుతున్న 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి రూ.76,270 నగదు, 10 సెల్‌ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లాలో జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రిమ్స్ సి.ఐ. రాజగోపాల్ తెలిపారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు ఎగ్గడి మునిస్వామి మృతి

**- పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**బొమ్మనహల్ మన జనప్రగతి, సెప్టెంబర్ 02:–**బొమ్మనహల్ మండలం గోవిందవాడ గ్రామం ఆర్డీటీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎగ్గడి మునిస్వామి (55) బుధవారం బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు,కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు మిరప నారు వేసేందుకు పొలానికి వెళ్లి ఆ పొలంలోనే అకస్మాత్తుగా కిందపడిపోవడంతో కుటుంబ సభ్యులు తొలుత ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి,అనంతరం అనంతపురానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, మునిస్వామి మృతి పట్ల రాయదుర్గం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు,ఎగ్గడి మునిస్వామి తెలుగుదేశం పార్టీ పట్ల ఎంతో అంకితభావంతో పనిచేసిన సీనియర్ నాయకుడని,గోవిందవాడ గ్రామంలో పార్టీ బలోపేతానికి ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేశారని కొనియాడారు,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు,కార్యకర్తలతో ఆయనకు ఉన్న అనుబంధం, పార్టీ పట్ల చూపిన నిబద్ధత ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు,మునిస్వామి మృతి విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు,పలువురు నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మునిస్వామి మృతి గోవిందవాడ గ్రామానికి, తెలుగుదేశం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. మునిస్వామి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఖీనందీశ్వర సన్నిధిలో ఎమ్మెల్సీ మధుసూదన్

**● ఆలయ మర్యాదలతో ఆహ్వానం**



**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**మండలం లోని నందిపల్లి గ్రామంలో వెలసిన శ్రీనందీశ్వరుడి సన్నిధిలో ఎమ్మెల్సీ మధుసూదన్, సెంట్రల్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ పామిడి వీర, వైసిపి రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి వీర ప్రతాప్ రెడ్డి లు సందర్శించారు. బుధవారం ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, వీరిని ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అర్చకుడు కృష్ణా స్వామి నేతృత్వంలో నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ కట్టడాలు ఎంతో ఆధ్యాత్మిక భావం కలిగి ఉందని కొనియాడారు.

## చిన్నకుడాలలో పోలీసుల గ్రామసభ

**- మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన**



**లింగాల మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పులివెందుల రూరల్ సీఐ శాంతిలాల్, లింగాల ఎస్ఐ జగదీశ్వరరెడ్డితో కలిసి చిన్నకుడాల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామసభ నిర్వహించి స్థానికులతో మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.మహిళల భద్రత, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

## హత్య కేసులో ముద్దాయి అరెస్ట్



**వీరబల్లి, మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** వీరబల్లిమండలంలో ఒది వీడుకస్పాలో గత నెల 29వ తేదీన, సయ్యద్ కాసింవలి అనే వ్యక్తి అదే గ్రామంలో ఉన్న షేక్ సాహిదా ఇంట్లో హత్య చేయబడ్డాడు. హత్య చేసిన వ్యక్తి లుషేక్ హుస్సేన్ భాష , షేక్ నాగిన్ భాష,షేక్ ఖాదర్ వలీ కలిసి హత్య చేసినట్లు రుజువు కావడం జరిగింది. ముద్దాయి అయిన ఖాదరవల్లినిబుధవారం అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై సుస్మిత తెలిపారు. మిగతా ఇద్దరు పరార్ లో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె సీఐ సురేష్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారే పల్లి గ్రామంలో మహిళా భద్రత, సైబర్ మోసాలపై అవగాహన



**వేముల మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**జిల్లా ఎస్.పి. షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు వేముల ఎస్.ఐ. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వేముల మండలంలోని నారే పల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళల భద్రత, సైబర్ మోసాలు మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా, ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు పోలీసులకు సహకరించాలని సూచించారు.

# గరుడ సేవ, వినాయక నిమజ్జనాలకు పకడ్బందీ ఏర్పాట్లు



**తిరుపతి,మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వినాయక చవితి వేడుకలు ఒకేసారి జరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పండుగలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశించారు.వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలిసి ఎస్పీ సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 18, 19 తేదీల్లో జరిగే గరుడ సేవ సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా వినాయక నిమజ్జనాలను 3వ లేదా 7వ రోజు తర్వాత నిర్వహించేలా అవగాహన కల్పించాలని సూచించారు.వినాయక సాగర్ వద్ద పటిష్టమైన బారికేడింగ్, క్రేన్లు, నిరంతర లైటింగ్, శిక్షణ పొందిన ఈతగాళ్లు, రెండు అత్యవసర ఆంబులెన్సులు, 24/7 భద్రతా పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డీజేలు, మద్యం సేవించి డ్రైవింగ్, అశాంతి సృష్టించడం, అశ్లీల నృత్యాలు, నిమజ్జన సమయంలో టపాకాయల వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జన శోభాయాత్రలకు రూట్ మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు, చిన్నారులకు ప్రత్యేక భద్రత కల్పించాలని కమిషనర్ ఎం. జయకృష్ణ అధికారులను ఆదేశించారు. టీటీడీ ఆధ్వర్యంలో వినాయక సాగర్ వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, తెప్పలు, ప్రసాదాల పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# కోట్లాది ప్రజల గుండెల్లో ఎన్నటికీ చెరగని స్థానం వైఎస్ఆర్‌ది

**ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి**

**ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులు**





**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**కోట్లాదిమంది తెలుగు ప్రజల గుండెల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ది ఎన్నటికీ చెరగని స్థానమని ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. బుధవారం దివంగత నేత డా.వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ఘన నివాళులు అర్పించారు.అనంతరం అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నమస్కరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డా.వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంక్షేమ పథకాలు నేటికీ చెరపని ముద్ర అని దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే అధ్యాయమన్నారు.పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించిన మహోత్తర పథకం ఆరోగ్యశ్రీ, కోట్లాదిమంది పేద బిడ్డలకు ఉచిత విద్యను అందించి చదువులకు బరోసా కల్పించిన పథకం ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్ ద్వారా రైతు సంక్షేమానికి, జలయజ్ఞంతో సాగునీటి రంగానికి సరికొత్త నడక నేర్పిన అపర భగీరథుడు వైఎస్ఆర్ అని అన్నారు. 108,104 అంబులెన్స్ సేవలు, రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ వంటి ఎన్నో పథకాలు నేటికీ చిరస్మరణీయం అని వెల్లడించారు. వైఎస్ఆర్ లేరని మరణవార్త విని ఆయనతో పాటు 700 మంది మృతి చెందారని, మహానేత వర్ధంతి సందర్భంగా వారికి సైతం వైఎస్ఆర్ బిడ్డ నివాళులు అర్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# నకిరేకల్ సీఎం సభను అడ్డుకుంటాం: మోదీరాందేవ్



**నార్కెట్‌పల్లి,మన జనప్రగతి సెప్టెంబర్ 02: –** నకిరేకల్ నియోజకవర్గానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాతే ఈ నెల 5న జరిగే మెడికల్ కాలేజ్ ప్రారంభోత్సవ సభకు సీఎం రేవంత్‌రెడ్డి రావాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ డిమాండ్ చేశారు.నార్కెట్‌పల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి, ఇచ్చిన హామీలకు సంబంధించిన జీవోలు, నిధులు విడుదల చేయాలని కోరారు. ఎస్ఎల్‌బీసీ, ధర్మారెడ్డి–పిల్లాయిపల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేయడంతో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఫార్మసీ, ఇంజినీరింగ్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఆరు గ్యారంటీల అమలు, విద్యార్థుల ఫీజు బకాయిల విడుదల, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేపట్టాలని కోరారు. హామీలు అమలు చేయకపోతే సీఎం సభను గ్రామగ్రామాన అడ్డుకుంటామని మోదీరాందేవ్ హెచ్చరించారు.సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహలింగం, వెంకటేశ్వరరావు, మనీల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 17 ఏళ్లైనా ప్రజల గుండెల్లోనే వైఎస్ఆర్.

**నాన్నే నా స్ఫూర్తి..అంటూ వైఎస్ జగన్ భావోద్వేగ ట్వీట్**

**తల్లి విజయమ్మ, సతిమణి భారతీతో కలిసి దివంగత నేతకు నివాళులు**





**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్.వైఎస్.రాజశేఖర్ రెడ్డి మరణించి 17 ఏళ్లైనా ప్రజల గుండెల్లోనే వైఎస్ఆర్ నిలిచిపోయారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సువర్ణపాలన అందించిన దివంగత నేత డా.వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా తనయుడు, వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాన్నే నా స్ఫూర్తి అంటూ భావోద్వేగమై తండ్రిని తలుచుకున్నారు.ఆ మహానేత 17వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, సతిమణి భారతీతో కలిసి ఆయన సమాధికి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు, వైఎస్ఆర్ అభిమానులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల మధ్య ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టి.ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా ఆయన పాలన కొనసాగిందని గుర్తు చేసుకున్నారు. సంక్షేమ, అభివృద్ధి ద్వారా పేదల గుండెల్లో చిరస్థాయి నేతగా డా.వైఎస్ఆర్ నిలిచారంటూ భావోద్వేగం అయ్యారు. అనంతరం ఘాట్ ప్రాంగణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 41వ డివిజన్ ఘనంగాలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుక



**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 02:–**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ 41వ డివిజన్లో డివిజన్ ఇంచార్జ్ వాసిరెడ్డి సత్య కుమార్ నేతృత్వంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్, కౌడ చైర్మన్ కలవడం సత్య, ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ వార్డులో జనసేన పార్టీని ప్రతి గడపకు తీసుకుని వెళ్లడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ జన్మ దినోత్సవ వేడుకల్లో బడిగంట దేవి,జొన్నడ వెంకటరమణ, గుడిమెట్ల స్వామి, భీమ శేఖర్, విద్యాసాగర్, బుజ్జి, నూకరాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు

# ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులు వేగవంతం చేయాలి.

**● రూ.330 కోట్లతో 15 ఎకరాల్లో ప్లాంట్ నిర్మాణం.**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు ఘన వ్యర్థాల నిర్వహణకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపడుతున్న ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. బుధవారం నగర శివార్లలోని గార్గేయపురం డంప్‌యార్డును కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పరిశీలించి, అక్కడ నిర్మిస్తున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ పనుల పురోగతిని కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పట్టాభి సమీక్షించారు.ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా దశాబ్దాలుగా గార్గేయపురం, జొహరాపురం డంప్‌యార్డుల్లో సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో పేరుకుపోయిన 10 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను బయో మైనింగ్ ద్వారా రెమీడియేషన్ చేస్తున్నట్లు తెలిపారు. పాత వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడంతో పాటు భవిష్యత్తులో చెత్త డంపింగ్ సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.చెత్త డంపింగ్‌కు శాశ్వత ముగింపు పలికి, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో గార్గేయపురం డంప్‌యార్డులో 15 ఎకరాల విస్తీర్ణంలో రూ.330 కోట్ల వ్యయంతో ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేలా అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో ఎనిచేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఆధునిక వ్యర్థాల నిర్వహణలో భాగంగా 9.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.8 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రతిరోజూ 200 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేసి, పునర్వినియోగానికి అనువుగా మార్చే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు.కర్నూలు నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చేపడుతున్న ఈ ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని పట్టాభిరామ్ సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య సాంకేతిక ఇంజనీరింగ్ ఈఈ గుర్రప్ప యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాల అమలులో వేగం, పారదర్శకతకు ప్రాధాన్యత




**మదనపల్లె,మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** కేంద్ర ప్రాయోజిత పథకాలను సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రజలకు పూర్తి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని రాజంపేట ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ పి.వి. మిథున్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మదనపల్లె కలెక్టరేట్‌లో కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో కలిసి దిశా కమిటీ సమావేశం నిర్వహించారు.కరువు పరిస్థితుల నేపథ్యంలో తాగునీరు, సాగునీరు, పశువులకు దాణా అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీ సూచించారు. జల్‌జీవన్ మిషన్ పెండింగ్ పనులు, బిల్లులను వేగంగా పరిష్కరించాలని తెలిపారు.ఉపాధి హామీ పథకంలో పనిదినాలు తగ్గడానికి కారణాలను పరిశీలించి, అర్హులైన కుటుంబాలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయం, పంటల బీమా, విద్యుత్ కనెక్షన్లు, ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై కూడా సమీక్షించారు.ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. అవినీతి, నిధుల దుర్వినియోగానికి తావులేకుండా శాఖల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టే పనులను నిర్ణీత సమయంలో, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఎంపీ సూచించారు. అవసరమైన చోట థర్డ్ పార్టీ క్వాలిటీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పులివెందులలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**పులివెందుల మన జనప్రగతి సెప్టెంబర్ 02:–** పులివెందుల పట్టణంలోని సమయంలో రీడింగ్ రూమ్ సమీపంలో పులివెందుల పట్టణానికి చెందిన ఆలూరు ముని జగదీష్ బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షుడు, కూటమి ప్రభుత్వం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పెద్ద కేకును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేంపల్లి జనసేన పార్టీకి కి చెందిన దాసరి రవికుమార్ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదగా డిప్యూటీ సీఎం జన్మదిన కేకును ఆయన కట్ చేశారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మునిస్వామి, సిద్దయ్య, ఆలూరు ప్రదీప్ ,ఆలూరు సందీప్, వాజ్పేయి, ప్రతాప్, వినయ్ కుమార్, ప్రణయ్,మదన్, భరత్, ప్రణీత్, అమర్,ఎదులయేని ప్రసాద్.తదితరులు పాల్గొన్నారు



PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174